

కరివిరాలలో సాగు చేస్తున్న బెండ తోట

# కూరగాయల సాగుతో లాభాలు

**ఆదర్శంగా కరివిరాల రైతు ముత్తయ్య**



గోంగూర తోట

నడిగూడెం, జూలై 19 : సాంప్రదాయ పంటల సాగులో నష్టపోతున్న రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెడితే మంచి ఫలితాలు ఉంటాయని నిరుపిస్తున్నాడు మండలంలోని కరివిరాల గ్రామానికి చెందిన రైతు కలకొండ ముత్తయ్య. మూడు ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని అందులో కూరగాయలు పండిస్తూ మంచి ఆదాయాన్ని పొందుతున్నాడు. తక్కువ పెట్టుబడితో వివిధ రకాల కూరగాయలను సాగు చేస్తూ రాబడి సాగిస్తున్నాడు. ఎకరంన్నర పొలంలో బెండ, గోకర, గోంగూర సాగు చేస్తున్నాడు. దశల వారీగా చేతిక అందివచ్చేలా సాగు చేపట్టాడు. కుటుంబ సభ్యులు సాగులో తోడుంటున్నారు. రోజూ రూ.300 నుంచి రూ.600 వరకు ఆదాయాన్ని పొందుతున్నాడు. ప్రస్తుతం కూరగాయలకు మంచి ధరలే పలుకుతుండడంతో సంతృప్తికర ఆదాయం వస్తుందని రైతు ముత్తయ్య తెలిపాడు. పెట్టుబడికి రూ.15 వేలు ఖర్చు అయిందని ఇప్పటి వరకు పెట్టుబడి పోను రూ.10 వేల వరకు ఆదాయం వచ్చినట్లు రైతు తెలిపాడు. పండిన ఆకు కూరలు, కూరగాయలను కరివిరాల, కేశవాపురం, కాగిత రామచంద్రాపురం గ్రామాల్లో సైకిల్‌పై తిరుగుతూ అమ్ముతున్నట్లు తెలిపాడు. గ్రామస్తులు కొందరు పొలం వద్దకే వచ్చి కొనుక్కొని వెళ్తున్నట్లు చెప్పారు. రసాయన ఎరువులు ఎక్కువగా వాడకుండా సాగు చేస్తుండడంతో ఖర్చు తగ్గి దిగుబడి వస్తుందని పేర్కొన్నాడు.

### మంచి ఫలితం దక్కుతుంది



కూరగాయల సాగుతో మంచి ఆదాయమే వస్తుంది. పెట్టుబడి ఖర్చు పోను రూ.10 వేల ఆదాయం వచ్చింది. ఎండాకాలంలో కష్టపడి పని చేసినందుకు మంచి ఫలితం దక్కుతున్నది. బెండ, గోకర, గోంగూరను సాగు చేసి సొంత గ్రామంతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల్లో అమ్ముతున్నా.

– కలకొండ ముత్తయ్య, రైతు

# బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే సహకార సంఘాల అభివృద్ధి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్
- కాపుగల్లులో రూ.70 లక్షలతో గోదాముల నిర్మాణానికి శంకుస్థాపన



కోదాడ రూరల్ : గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ రూరల్, జూలై 19 : బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో సహకార సంఘాలు అభివృద్ధి బాట పట్టాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని కాపుగల్లు గ్రామంలో నాబార్డు నిధులు రూ.70 లక్షలతో నూతనంగా నిర్మించనున్న ధాన్యం గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. రైతులు సహకార సంఘులు అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం హరితహారంలో భాగంగా మొక్క నాటారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవితారెడ్డి, సర్పంచ్, మండలాధ్యక్షుడు కాసాని శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నంబూరి సూర్యం, మాజీ సర్పంచ్ తొండపు సతీశ్, మందలపు శేషు, మల్లెల పుల్లయ్య, ఉన్నం హనుమంతరావు, గంటా శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు పాపారావు, కొండ సైదులు, బాలేబోయిన రాజు, జిల్లా బోసు, వెంకటేశ్వర్లు, అధికారులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాలకవర్గం పాల్గొన్నారు.

### ఆధునికత వైపు ప్రభుత్వ బడులు

నడిగూడెం : గత పాలనలో అధ్వాన్నంగా ఉన్న ప్రభుత్వ బడులు బీఆర్ఎస్ ప్రభుత్వ చేపట్టిన మన ఊరు–మన బడి కార్యక్రమంతో ఆధునికత వైపుగా పయనిస్తున్నాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండలంలోని రత్నవరం, బృందావనపురం పాఠశాలల్లో అదనపు గదులు, మౌలిక సదుపాయాల పనులను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, బీసీ, మైనార్టీ గురుకులాలను ఏర్పాటు చేసి పేద, మధ్య తరగతి పిల్లలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు, ఎంఈఓ సలీం షరీఫ్, సొసైటీ చైర్మన్ పుట్టా రమేశ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు దేవబత్తిని వెంకటనర్సయ్య, అనంతుల ఆంజనేయులు, సర్పంచులు పద్మా ప్రభాకర్‌రెడ్డి, హనుమయ్య, ఎంపీటీసీ గోలి సునీతవెంకన్న, పోలంపెల్లి వెంకటేశ్వర్లు, వీరబాబు, కృష్ణమూర్తి, గోవింద్ పాల్గొన్నారు.

### మన ఊరు-మన బడితో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

మునగాల : మన ఊరు–మన బడితో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ వచ్చిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామంలో మన ఊరు–మన బడి కార్యక్రమం కింద ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన పనులను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. అలాగే ఎమ్మెల్యే అభివృద్ధి నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన కబరస్తాన్ ప్రహరీని ప్రారంభిచారు. కార్యక్రమంలో ఎంఈఓ సలీం షరీఫ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తొగరు రమేశ్, నల్లపాటి శ్రీనివాస్‌రావు, ఎలక నరేందర్‌రెడ్డి, సర్పంచ్ ఈరమ్మ, వెంకన్న, రైతు బంధు సమితి అధ్యక్షుడు ఇంద్రారెడ్డి, వీనేపల్లి రమేశ్‌బాబు, బంగారు సత్యం, వీరయ్య, నాగరాజు, పాషా, దస్తగిరి పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవానికి యోగా ఉపయుక్తం

- ప్రముఖ వైద్యులు ప్రమీల శ్రీపతిరెడ్డి



ఆసనాలు వేస్తున్న గర్భిణులు

కోదాడటౌన్, జూలై 19 : గర్భిణులకు సాధారణ ప్రసవం జరిగేందుకు యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని పట్టణ ప్రముఖ వైద్యులు ప్రమీల శ్రీపతిరెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని సూర్యాపేట రోడ్డులోని బ్రహ్మకుమారీస్ ఆశ్రమంలో తెలంగాణ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాణాయామం, ధ్యాన శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. మానసిక, శారీరక ధృఢత్వంతో పాటు ఆరోగ్యవంతమైన శిశువుల జననానికి యోగాసనాలు ఎంతగానో ఉపయోగపడుతాయని చెప్పారు. రక్తహీనత, బీపీ, హైబీపీ నివారణకు, మానసిక ప్రశాంతతకు యోగ తోడ్పడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యులు సందీప్, లక్ష్మి, విజయలక్ష్మి, స్ఫూర్తి కుటుంబ సభ్యులు విమలా దేవి, రామారావు, నర్సయ్య పాల్గొన్నారు.

## ఆర్గానిక్ వ్యవసాయ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలి

- వ్యవసాయ సామాజిక కార్యకర్త గోపి

నడిగూడెం, జూలై 19 : ఆర్గానిక్ వ్యవసాయంపై రైతులు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వ్యవసాయ సామాజిక కార్యకర్త గోపి కోరారు. ఈ మేరకు సేంద్రీయ సహజ వ్యవసాయం జాతీయ కేంద్రం డైరెక్టర్‌కు మంగళవారం లేఖ రాశారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. సేంద్రీయ వ్యవసాయం చేస్తున్న రైతులకి ఆర్గానిక్ ధ్రువీకరణ పత్రం ఎలా పొందాలనే అనే అంశంపై హైదరాబాద్‌లో ప్రత్యేక శిక్షణ నిర్వహించాలన్నారు. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్, మహారాష్ట్రలోని నాందేడ్‌లో మాత్రమే శిక్షణ ఉన్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల రైతుల ప్రయోజనార్థం హైదరాబాద్‌లో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

### ఈవీఎంలపై అవగాహన

మోతె, జూలై 19 : ఈవీఎం(ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్)పై ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నట్లు తాసీల్దార యాదగిరి తెలిపారు. బుధవారం తాసీల్దార్ కార్యాలయంలో ఈవీఎం ఓటింగ్ విధానంపై ఓటర్లకు అవగాహన కల్పించి మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ సూరయ్య, ఆర్ఐ అజయ్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న తాసీల్దార్ యాదగిరి

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

- ఎంపీపీ జ్యోతి



మొక్కలు నాటుతున్న ఎంపీపీ జ్యోతీమధుబాబు

నడిగూడెం, జూలై 19 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు అన్నారు. బుధవారం మండలంలోని చాకిరాలలో హరితహారం మొక్కలు నాటి మాట్లాడారు. ఇంటింటికీ మొక్కల పంపిణీని ముమ్మరం చేయాలని సూచించారు. వర్షాలు పడుతున్నందున ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది మండలంలో లక్ష్యం మేరకు మొక్కల నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని పేర్కొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై ఇంటింటి ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నడిగూడెం, జూలై 19 : ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని 5వ వార్డులో ప్రభుత్వ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. పేద ప్రజల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లుత తెలిపారు. కార్యక్రమంలో బోనగిరి ఉపేందర్, జలీల్, అమరబోయిన సైదారావు, కాసాని శివకృష్ణ, తంగేల్లి మహేశ్, కాసారపు వెంకన్న, జంపాల వెంకన్న పాల్గొన్నారు.

### బెంబేలెత్తిస్తున్న కొండ ముచ్చులు

నడిగూడెం, జూలై 19 : నడిగూడెంలో కొండ ముచ్చులు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. ఇండ్లలోకి చొరబడి వస్తువులను చిందర వందర చేస్తూ దొరికినవి వేసుకుపోతున్నాయి. చిన్నారులు, మహిళలు ఆరు బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. అధికారులు స్పందించి కొండ ముచ్చుల బెడద తప్పించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.



ఇండ్ల మధ్య సంచరిస్తున్న కొండ ముచ్చులు

### తాత్కాలిక అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు

కోదాడటౌన్, జూలై 19 : కోదాడ పట్టణంలోని కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తాత్కాలిక అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం.నాగు తెలిపారు. ఇంగ్లీష్, తెలుగు, హిస్టరీ, జువాలజీ, కంప్యూటర్ సైన్స్‌లో 2 పోస్టులకు కలిపి మొత్తం 6 పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 25 వరకు దరఖాస్తు చేసుకోవాలని వెల్లడించారు. పీజీలో 55 శాతం మార్కులు కలిగి ఉండాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం, పీహెచ్‌డీ, నెట్, సెట్ కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు.

### మహాలక్ష్మి ఆలయంలో చోరీ

కోదాడ రూరల్, జూలై 19 : మండలంలోని తొగర్రాయి గ్రామ శివారులో గల శ్రీమహాలక్ష్మి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. రూరల్ ఎస్ఐ సాయిప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. దొంగలు ఆలయ ప్రధాన ద్వారం తాళం పగులగొట్టి వెండి కిరీటాలు, శఠగోపం, బంగారు వస్తువులు అపహరించుకుపోయినట్లు తెలిపారు. ఆలయ చైర్మన్ ప్రియానందస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

### నేటి నుంచి ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

అనంతగిరి, జూలై 19 : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల ప్రజలకు ఆల్బెండజోల్ మాత్రలను గురువారం నుంచి పంపిణీ చేయడం జరుగుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ రంజిత్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో విలేకరులతో మాట్లాడుతూ 19 ఏండ్ల లోపు వయస్సు గల వారికి మాత్రలను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో ఉచితంగా పంపిణీ చేస్తామని వెల్లడించారు.